అపార విజ్ఞాన సంపత్తి... క్రియాశీలక పరిశోధనల కృషి

ప్రపంచ రేబిస్ వ్యతిరేక దినం

- ప్రముఖ శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ రేబిస్‌కు టీకాను కనుగొన్న రోజుకు గుర్తుగా 2007 నుంచి ప్రతి సంవత్సరం రేబిస్ వ్యతిరేక దినం నిర్వహిస్తారు.
- 2024 ప్రపంచ రేబిస్ డే థీమ్: బ్రేకింగ్ రేబిస్ బౌండరీస్
- గ్లోబల్ అలియాన్స్ ఫర్ రేబిస్ కంట్రోల్ అనే స్వచ్ఛంద సంస్థ ఏటా ప్రపంచ రేబిస్ వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుతుంది.
- రేబిస్ కుక్కల నుంచి మనుషులకు వ్యాపిస్తుంది. ఈ వైరస్‌ను లిసా వైరస్ అని కూడా అంటారు.
- ప్రముఖ ఫ్రెంచ్ జీవశాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ పలు వ్యాధులకు కారణమవుతున్న సూక్ష్మజీవులను కనుగొని వాటి ద్వారా వచ్చే వ్యాధుల నివారణకు టీకాలు కనిపెట్టారు. ముఖ్యంగా కుక్కల నుంచి వ్యాపించే రేబిస్‌కి 1885లో టీకా వ్యాక్సిన్ కనుగొన్నారు.

యునెస్కో జాబితాలోకి గండికోట

- యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితాలో చేర్చే ప్రక్రియలో భాగంగా 10 జియోలాజికల్ సైట్‌లను భారతీయ పురాతత్వ విభాగానికి (ఏఎస్ఐ) పంపించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ ప్రతిపాదన ప్రస్తుతం పరిశీలన దశలో ఉందని తెలిపింది.
- ఏఎస్ఐకు పంపిన జాబితాలో ఏపీలోని గండికోట లోయ, మహారాష్ట్రలోని లూనార్ సరస్సు, మధ్యప్రదేశ్‌లోని భేడాఘాట్ మొదలైనవి ఉన్నాయి.
- ఇప్పటివరకు భారత్‌కు చెందిన 42 ప్రదేశాలు ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితాలో చోటు దక్కించుకున్న వాటిలో ఒక్క జియోలాజికల్ సైట్ కూడా లేదు.

గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ 2024

- ప్రపంచ మేధో సంపత్తి సంస్థ (డబ్ల్యూఐపీవో) విడుదల చేసిన 17వ ఎడిషన్ గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ 2024లో 133 దేశాల్లో భారత్ 39వ స్థానంలో నిలిచింది. 2023తో పోలిస్తే భారత్ ఒక స్థానాన్ని మెరుగుపరుచుకుంది.
- భారత్ 2015లో 81వ స్థానంలో ఉండగా ప్రస్తుతం(2024) 39వ స్థానానికి చేరింది. అలాగే భారత్ మధ్య, దక్షిణాసియాలోని 10 దేశాల్లో మొదటి స్థానంలో నిలిచింది.
- గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో స్విట్జర్లాండ్, స్వీడన్, యునైటెడ్ స్టేట్స్, సింగపూర్, యునైటెడ్ కింగ్‌డమ్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, ఫిన్లాండ్, నెదర్లాండ్స్, జర్మనీ, డెన్మార్క్ మొదటి పది స్థానాల్లో నిలవగా, చైనా 11వ స్థానంలో, చివరి స్థానంలో అంగోలా నిలిచింది.
- అపారమైన విజ్ఞాన సంపత్తి, క్రియాశీలకమైన స్టార్టప్ వ్యవస్థ, ప్రభుత్వ.. ప్రైవేట్ పరిశోధన సంస్థల కృషి ఇందుకు దోహదపడ్డాయని డబ్ల్యూఐపీవో వివరించింది.
- జాతీయ ఆవిష్కరణల వ్యవస్థను సుసంపన్నం చేయడంలో అటామిక్ ఎనర్జీ విభాగం, శాస్త్ర సాంకేతిక విభాగం, బయోటెక్నాలజీ విభాగం, అంతరిక్ష విభాగం మొదలైన సైంటిఫిక్ డిపార్ట్‌మెంట్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని డబ్ల్యూఐపీవో పేర్కొంది.
- భారత్ గత 14 సంవత్సరాలుగా గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ (జీఐఐ)లో తన స్థానాన్ని వేగంగా మెరుగుపరుచుకుంటూనే ఉంది.
- దేశంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ; డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ; డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్ సంస్థలు నేషనల్ ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను సుసంపన్నం చేయడంలో కీలక పాత్ర పోషించాయి.
- అలాగే ఎలక్ట్రిక్ వాహనాలు, బయోటెక్నాలజీ, నానో టెక్నాలజీ, ప్రత్యామ్నాయ ఇంధన వనరులు మొదలైన విభిన్న రంగాల్లోని విధానాల్లో ఆవిష్కరణలను తీసుకొని రావడం కోసం నీతి ఆయోగ్ కృషి చేస్తుంది.

ఇండెక్స్‌లో భారత్ పనితీరు

సం.	స్థానం	ఇన్నోవేషన్	
		ఇన్‌పుట్స్	అవుట్‌పుట్స్
2020	48	57	45
2021	46	57	45
2022	40	42	39
2023	40	46	35
2024	39	44	33

ఉత్తమ పర్యాటక గ్రామంగా దేవ్‌మాలీ

- రాజస్థాన్‌లోని అజ్మేర్ సమీప బ్యావర్ జిల్లాకు చెందిన దేవ్ మాలీ గ్రామం భారత్‌లో ఉత్తమ పర్యాటక గ్రామంగా ఎంపికైంది.
- ఢిల్లీలో నవంబరు 27న జరిగే ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ఈ గ్రామానికి అవార్డు అందించనుంది.

దేవ్‌మాలీ గ్రామం ప్రత్యేకత

- గ్రామానికి చెందిన 3,000 బీఘాల (1,875 ఎకరాల) భూమిని స్థానికంగా కొండపై వెలసిన దేవనారాయణ్ స్వామికి అంకితం చేశారు.
- కొండపై వెలసిన దేవనారాయణుని అందమైన ఆలయం ఈ గ్రామానికి ప్రధాన ఆకర్షణగా ఉంటుంది.
- ఏళ్ల తరబడి గ్రామంలో నివసిస్తున్న స్థానికులకు భూ యాజమాన్య పత్రాలు ఉండవు. గ్రామస్థులకు శాశ్వత నివాసాలూ లేవు. ఎటుచూసినా గడ్డి కప్పిన మట్టి ఇళ్లే కనిపిస్తాయి.
- గ్రామంలో మాంసాహారం, మద్యపానం నిషేధం. ఇళ్లకు తాళాలు లేకున్నా దశాబ్దాలుగా దొంగతనాలంటే ఏమిటో అక్కడి గ్రామస్థులెరుగరు.
- చూడదగ్గ పర్యాటక ప్రదేశాలు, స్థానిక సంస్కృతిని పరిరక్షించడంలో గ్రామాలు పోషిస్తున్న పాత్ర ఆధారంగా ఈ అవార్డులకు ఎంపిక జరిగింది.
- ఈ గ్రామం సుసంపన్నమైన సంస్కృతి, సంప్రదాయాలు, ప్రకృతి అందాలకు ప్రసిద్ధి చెందింది.
- ముఖ్యంగా సమతుల్య జీవన విధానం, పర్యావరణం వంటి అంశాలను ఆధారంగా చేసుకుని ఉత్తమ పర్యాటక గ్రామాలను ఎంపిక చేసినట్లు మంత్రిత్వ శాఖ పేర్కొంది.

మార్బర్గ్ వైరస్



- ఆఫ్రికా దేశమైన రువాండాలో మార్బర్గ్ వైరస్ సోకి 8 మంది మరణించారు.
- మార్బర్గ్ వైరస్, ఎబోలా వైరస్ రెండూ ఫిలోవిరిడే కుటుంబానికి చెందినవి. ఈ రెండు వైద్య పరంగా ఒకే విధమైన వ్యాధులే.
- మార్బర్గ్ వైరస్‌ను 1967 లో జర్మనీలోని మార్బర్గ్, ఫ్రాంక్‌ఫర్ట్‌లో తొలిసారి గుర్తించడంతో దీనికి మార్బర్గ్ వైరస్ అని పెట్టారు.
- రౌసెట్టస్ ఈజిప్టియాకస్ పూట్ గబ్బిలాల నుంచే వైరస్ వ్యాప్తి చెందింది.
- ఇది గబ్బిలాల నుంచి మానవులకు వ్యాపిస్తుంది. వైరస్ సోకిన జంతువులు/వృక్షులను నేరుగా తాకడం వల్లగానీ, వారు/అవి తాకిన ప్రదేశాలను ముట్టుకోవడం వల్ల మానవుల్లో ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. అలాగే, వైరస్ సోకిన వ్యక్తి రక్తం, ఇతర శరీర ద్రవాల ద్వారా ఈ వైరస్ వ్యాప్తి చెందే అవకాశం ఉంది.
- వైరస్ సోకిన రెండు నుంచి 21 రోజుల్లో ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి.
- తీవ్ర జ్వరం, తీవ్ర తలనొప్పి, అలసట వంటి లక్షణాలతో అకస్మాత్తుగా తీవ్ర అనారోగ్యానికి గురవుతారు.
- 8 నుంచి 9వ రోజున మరణాలు సంభవిస్తున్నాయని ఈ నివేదిక పేర్కొంది.
- అంగోలా, డీఆర్ కాంగో, గినియా, కెన్యా, మర్బర్గ్, ఈక్వెటోరియల్ గినియా మొదలైన దేశాల్లో ఈ వైరస్ వ్యాప్తి చెందుతూ ఉంది.

చీఫ్ ఎకనమిస్ట్స్ అవుట్‌లుక్

- ప్రపంచ ఆర్థిక వేదిక ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దిగ్గజ ముఖ్య ఆర్థిక వేత్తల అభిప్రాయాలతో రూపొందించిన నివేదికలో ముఖ్యాంశాలు
- రుణ స్థాయిలు, ఆర్థిక సవాళ్లు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలపై ఒత్తిడి పెంచుతుందని పేర్కొంది.
- అభివృద్ధి చెందిన, వర్ధమాన ఆర్థిక వ్యవస్థల్లో పెరిగిన రుణ స్థాయిలు ఆందోళనలకు దారి తీస్తున్నాయని ఈ నివేదిక పేర్కొంది.
- రుణస్థాయిలు పెరిగిపోతే, అత్యవసర రంగాలైన మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య సంరక్షణపై ప్రభుత్వాలు పెట్టుబడులు తగ్గిస్తాయని పేర్కొంది.
- అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో వచ్చే ఏడాదిలో రుణ ఎగవేతలు పెరుగుతాయని 39 శాతం మంది ఆర్థికవేత్తలు అంచనా వేశారు.
- అమెరికాలో 2024, 2025 సంవత్సరాల్లో బలమైన వృద్ధి నమోదయ్యే అవకాశం ఉందని సుమారు 90% మంది ముఖ్య ఆర్థిక వేత్తలు అంచనా వేస్తున్నారు. కఠిన పరపతి విధాన సమీక్ష ఇందుకు దోహదం చేస్తుందన్నారు.
- అమెరికాలో ఎన్నికలు కూడా అంతర్జాతీయ ఆర్థిక విధానాలపై గణనీయ ప్రభావం చూపుతాయని 80% మంది ఆర్థిక వేత్తలు పేర్కొన్నారు.

- ఐరోపాలో ఈ ఏడాది మిగిలిన 3 నెలల్లో బలహీన వృద్ధి నమోదయ్యే అవకాశం ఉందని 75% మంది ఆర్థికవేత్తలు వెల్లడించారు. చైనాలో 2024, 2025 సంవత్సరాల్లో బలహీన/అతి బలహీన వృద్ధి నమోదు కావొచ్చని 40% మంది పేర్కొన్నారు.
- దక్షిణాసియాలో బలమైన/అతి బలమైన వృద్ధి నమోదు కావొచ్చని, దీనికి భారత వృద్ధి సహకారం అందిస్తుందని 70% మంది ముఖ్య ఆర్థిక వేత్తలు అంచనా వేశారు.
- అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) ఇటీవల భారత జీడీపీ వృద్ధి అంచనాను 6.8% నుంచి 7 శాతానికి పెంచిన విషయాన్ని డబ్ల్యూఈఎఫ్ గుర్తు చేసింది.

భారతదేశ పరిస్థితి

- భారత్ ఆర్థిక వ్యవస్థ దృఢంగా ఉండటంతో, ప్రపంచంలో దక్షిణాసియా రాణించేందుకు ఉపకరిస్తుందని వెల్లడించింది.
- మోదీ ప్రభుత్వం 10 ఏళ్ల క్రితం తీసుకొచ్చిన భారత్‌లో తయారీ 'మేకిన్ ఇండియా'తో దేశం నుంచి ఎగుమతులు పెరగడంతో పెట్టుబడులకు ఊతం లభించింది.
- 2014, సెప్టెంబరు 25న ప్రారంభించిన ఈ కార్యక్రమం ద్వారా చేపట్టిన పలు చర్యల వల్ల స్థానిక తయారీకి ఊతం లభించింది.
- 14 రంగాల కోసం ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహకాల (పీఎల్ఐ) పథకాలను అమలు చేయడంతో పాటు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) నిబంధనల సరళీకరణ, వ్యాపార నిబంధనల సడలింపు, ఏక గవాక్ష అనుమతులు, జాతీయ లాజిస్టిక్స్ విధాన ఆవిష్కరణలనూ చేపట్టారు. ఈ నేపథ్యంలో వివిధ రంగాల్లో ఎగుమతులు పెరిగాయి. ఆర్థిక వ్యవస్థ బలోపేతమైంది.

మల్లవరపు బాలలత
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

సికింద్రాబాద్‌లో...

సికింద్రాబాద్‌లోని ఎక్స్ సర్వీస్‌మెన్ కంట్రిబ్యూటరీ హెల్త్ స్కీం స్టేషన్ (ఈసీహెచ్ఎస్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 102
- **పోస్టులు:** ఓఐసీ పాలీక్లినిక్, మెడికల్ స్పెషలిస్ట్, గైనకాలజిస్ట్, డ్రైవర్, క్లర్క్, డీఈవో తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 20
- **వెబ్‌సైట్:** https://www.echs.gov.in

ఐపీపీబీలో...

ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఐపీపీబీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 344
- **పోస్టులు:** ఎగ్జిక్యూటివ్
- వీటిలో తెలంగాణలో 15 ఖాళీలు ఉన్నాయి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 31
- **వెబ్‌సైట్:** http://www.ippbonline.com

సైంటిస్ట్ పోస్టులు

నేషనల్ టెక్నికల్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఎన్‌టీఆర్‌వో)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 75
- **పోస్టులు:** సైంటిస్ట్
- **విభాగాలు:** ఈసీఈ, కంప్యూటర్ సైన్స్, జియో-ఇన్ఫర్మాటిక్స్ అండ్ రిమోట్ సెన్సింగ్, మ్యాథమెటిక్స్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 8
- **వెబ్‌సైట్:** https://ntro.gov.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : కరెంట్ అఫైర్స్, ఆధునిక భారతదేశ చరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

హైదరాబాద్‌లో వహాబీ ఉద్యమానికి నాయకత్వం వహించినవారు?

అక్టోబర్ 6 తరువాయి

230. మొదటి సాలార్ జంగ్ కాలానికి సంబంధించి కింది వాటిని జత చేయండి?

1. కేంద్ర ఇనాం కార్యాలయం	ఎ. 1875
2. హోలీసిక్కా కరెన్సీ (నాణెం) ప్రారంభం	బి. 1858
3. నిజాం స్టేట్ రైల్వే శాఖ ఏర్పాటు	సి. 1869
4. స్టాంప్ పేపర్ కార్యాలయం ఏర్పాటు	డి. 1861

1. 1-ఎ, 2-బి, 3-సి,4-డి 2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-ఎ, 3-డి,4-బి 4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

231. 1868లో మొదటి గ్రాండ్ ట్రంక్ రోడ్డు ఏ నగరాల మధ్య నిర్మించారు?
1. హైదరాబాద్-బొంబాయి 2. హైదరాబాద్ - నాగపూర్
3. హైదరాబాద్-షోలాపూర్ 4. హైదరాబాద్- మైసూర్

232. కింది వాటిని జత చేయండి.

1. ఛాదర్‌ఘాట్ పాఠశాల	ఎ. 1881
2. నిజాం కళాశాల	బి. 1884
3. మహబూబియా కళాశాల	సి. 1887
4. గ్లోరియా బాలికల పాఠశాల	డి. 1872

ఎ. 1-ఎ,2-బి,3-సి, 4-డి బి. 1-డి,2-సి,3-బి,4-ఎ
సి. 1-సి,2-డి,3-ఎ,4-బి డి. 1-బి,2-ఎ,3-డి,4-సి

233. నిజాం కాలం నాటి ప్రైవేటు పాఠశాలలను ఏమనేవారు?
1. ఖాంగీలు 2. మదర్సాలు
3. దారుల్ ఉలుం 4. ఏదీ కాదు

234. హైదరాబాద్ రాజ్యంలో ఏర్పడిన కల్లోల పరిస్థితుల (1816)ను చక్కదిద్దడానికి ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసి పిండారీలు, భిల్లులు, స్థానిక జమీందారుల తిరుగుబాట్లను అణిచివేసిన బ్రిటిష్ ప్రతినిధి ఎవరు?
1. రాబర్ట్ క్లైవ్ 2. జనరల్ వెల్లస్లీ
3. రేమండ్ 4. హెన్రీ రస్సెల్

235. ఏ నిజాం పరిపాలన కాలంలో బ్రిటిష్ వ్యతిరేక వహాబీ ఉద్యమం ప్రారంభమయ్యింది?
1. రెండో నిజాం 2. మూడో నిజాం
3. నాలుగో నిజాం 4. ఐదో నిజాం

236. హైదరాబాద్‌లో వహాబీ ఉద్యమానికి నాయకత్వం వహించింది ఎవరు?
1. నసీరుద్దౌలా
2. ముబారిజ్ ఉద్దౌలా
3. అఫ్జలుద్దౌలా 4. ఎవరూ కాదు

237. కింది రెండు వ్యాఖ్యల్లో ఒకటి ప్రతిపాదన (ఎ) రెండోది కారణం(ఆర్). వీటిని దృష్టిలో పెట్టుకుని సరైన జవాబును గుర్తించండి.
ప్రతిపాదన (ఎ): నిజాంకు, ప్రభుత్వానికి సేవ చేసిన వారికి ఇచ్చే భూములను జాగీర్లు అనేవారు. జాగీర్దార్లకు ఆ భూమిపై పూర్తి హక్కులు ఉంటాయి.
కారణం (ఆర్): జాగీర్దారీ విధానాన్ని మధ్య ఆసియా ప్రాంతం నుంచి ఢిల్లీ సుల్తానులు తీసుకొచ్చి భారతదేశంలో ప్రవేశపెట్టారు.
1. (ఎ), (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2. (ఎ), (ఆర్) సరైనవే, కాని (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
3. (ఎ) సరైనది, (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు, (ఆర్) సరైనది

238. కింద రెండు వ్యాఖ్యల్లో ఒకటి ప్రతిపాదన (ఎ) రెండోది కారణం (ఆర్). వీటిని దృష్టిలో పెట్టుకుని సరైన జవాబును గుర్తించండి.
ప్రతిపాదన (ఎ): 1857లో సిపాయిల తిరుగుబాటు ప్రభావం దక్షిణ భారతదేశంలోని ఆంధ్ర ప్రాంతం కంటే హైదరాబాద్ సంస్థానం ప్రజలపై ఎక్కువగా ఉంది.
కారణం (ఆర్): హైదరాబాద్ సంస్థానంలో ముస్లింల ప్రాబల్యం ఎక్కువగా ఉండేది. సహజంగానే వీరు ఉత్తర భారతదేశంలోని ముస్లిం తిరుగుబాటుదారుల వైపు మొగ్గు చూపారు.
1. (ఎ), (ఆర్) రెండు సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2. (ఎ), (ఆర్) రెండు సరైనవే, కాని (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
3. (ఎ) సరైనదే, కాని (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు, (ఆర్) సరైనదే

239. తెలంగాణలో తొలి స్వాతంత్ర్య సమర యోధుడిగా పేర్కొనదగిన వ్యక్తి?
1. గులాం రసూల్ ఖాన్
2. మీర్ ఫిదా అలీ
3. ముబారిజుద్దౌలా
4. ఎవరూ కాదు

గ్రూప్స్ ప్రత్యేకం
చరిత్ర బిట్స్

240. కింది వ్యాఖ్యలను పరిశీలించి సరైనది లేదా సరైన వాటిని గుర్తించండి.
1. నిజాం అఫ్జలుద్దౌలా అతని దివాన్ (ప్రధాని) మొదటి సాలార్‌జంగ్ అనుకూలంగా ఉండేవారు.
2. 1857 తిరుగుబాటులో బ్రిటిషర్లకు సహాయం చేసిన నిజాం అఫ్జలుద్దౌలాకు వైస్రాయ్ కానింగ్ 'స్టార్ ఆఫ్ ఇండియా' బిరుదు ఇచ్చి గౌరవించాడు.
3. వహాబీ ఉద్యమం 1857 సిపాయిల తిరుగుబాటు స్ఫూర్తినిచ్చింది
1. ఎ మాత్రమే 2. 2 మాత్రమే
3.1,2 మాత్రమే 4. మూడు సరైనవే

241. సరికాని (తప్పు) వ్యాఖ్యను గుర్తించండి.
1. మొదటి సాలార్‌జంగ్ అనేక విద్యా సంస్కరణలు ప్రవేశపెట్టాడు. హైదరాబాద్ రాజ్యంలో ఆంగ్ల భాషా బోధన, పాశ్చాత్య విద్యావ్యాప్తికి అనేక పాఠశాలలు నెలకొల్పాడు
2. మొదటి సాలార్‌జంగ్ అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ, బెనారస్ హిందూ యూనివర్సిటీలను ఏర్పాటు చేశాడు.
3. ఇతడే పాలకుల పిల్లల కోసం 1873 లో 'మదర్సా-ఇ-ఆలియా' స్థాపించాడు
1. 1 2. 2 3. 1, 3 4. 3

242. కింద రెండు వ్యాఖ్యల్లో ఒకటి ప్రతిపాదన (ఎ) రెండోది కారణం(ఆర్). వీటిని దృష్టిలో పెట్టుకుని సరైన జవాబును గుర్తించండి.
ప్రతిపాదన (ఎ): సాలార్ జంగ్ పోలీస్ సంస్కరణలు ప్రవేశపెట్టాడు'మహకామ-ఇ-కొత్వాలి' అనే పోలీసు విభాగాన్ని, నిజామత్ అనే పోలీసు దళాన్ని ఏర్పాటు చేశాడు.
కారణం (ఆర్): హైదరాబాద్ రాజ్యంలో 1865కు ముందు సరైన పోలీసు వ్యవస్థ లేదు. రెవెన్యూ అధికారులే పోలీసు విధులను నిర్వహించేవారు.
1. (ఎ), (ఆర్) సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2. (ఎ), (ఆర్) సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
3. (ఎ) సరైనది, (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు, (ఆర్) సరైనది

243. అలీ నవాజ్‌జంగ్ పుట్టిన రోజు జూలై 11ను తెలంగాణ ప్రభుత్వం(2014లో)ఏ దినంగా ప్రకటించింది?
1. తెలంగాణ పోలీస్ డే
2. తెలంగాణ ఇంజినీర్స్ డే
3. తెలంగాణ ఎడ్యుకేషన్ డే
4. తెలంగాణ డాక్టర్స్ డే

244. నిజాం కాలానికి సంబంధించి కింది అంశాలను జత చేయండి.

1. హైదరాబాద్ నగరాభివృద్ధి సంస్థ ఏర్పాటు	ఎ. 1908
2. జూబ్లీహాల్ (టౌన్‌హాల్) నిర్మాణం పూర్తి	బి.1916
3. కాచిగూడ రైల్వే స్టేషన్	సి. 1912
4. మూసీ నదికి వరదలు	డి. 1913

ఎ. 1-సి,2-డి,3-బి,4-ఎ బి. 1-ఎ,2-బి,3-సి,4-డి
సి. 1-బి,2-ఎ,3-డి,4-సి డి. 1-సి,2-బి,3-ఎ,4-డి

245. మొదటి సాలార్ జంగ్ కాలంలో పోలీస్ వ్యవస్థకు సంబంధించి కింది అంశాలను జత చేయండి.

1. మహతామీన్	ఎ. పోలీస్ సూపరింటెండెంట్
2. అమీన్	బి. ఇన్‌స్పెక్టర్
3. చౌకీ	సి. పోలీస్ స్టేషన్
4. జమేదారు	డి. హెడ్ కానిస్టేబుల్

1. 1-ఎ,2-బి,3-సి,4-డి 2. 1-డి,2-సి,3-బి,4-ఎ
3. 1-సి,2-డి,3-ఎ,4-బి 4. 1-బి,2-ఎ,3-డి,4-సి

1. మీర్ ఫర్యందా అలీఖాన్ నజీరుద్దౌలా (నాలుగో నిజాం)
2. మీర్ తహ్నియత్ అలీఖాన్ అఫ్జలుద్దౌలా (ఐదో నిజాం)
3. మీర్ మహబూబ్ అలీఖాన్ (ఆరో నిజాం)
4. మీర్ ఉస్మాన్ అలీఖాన్ (ఏడో నిజాం)

247. పహాడీ షరీఫ్‌లో గల సమాధి ఎవరిది?
1. మీర్ మహబూబ్ అలీఖాన్
2. బాబా సర్ఫుద్దీన్
3. బాగ్‌మతి 4. ఉస్మాన్ అలీఖాన్

248. కింద రెండు వ్యాఖ్యల్లో ఒకటి ప్రతిపాదన (ఎ) రెండోది కారణం(ఆర్). వీటిని దృష్టిలో పెట్టుకుని సరైన జవాబును గుర్తించండి.
ప్రతిపాదన (ఎ): 1857 సిపాయల తిరుగుబాటు విఫలం కావడం వల్ల దేశంలో ఆంగ్లేయులకు, హైదరాబాద్‌లో వారి అనుచరులుగా సాలార్‌జంగ్, నిజాం మీర్ మహబూబ్ అలీఖాన్‌లకు తిరుగులేని ఆధిపత్యం దక్కింది.
కారణం (ఆర్) : బ్రిటిష్ వారికి అన్ని విధాల సహకరించినందుకు బ్రిటిష్ రాణి మీర్ మహబూబ్ అలీఖాన్ 'స్టార్ ఆఫ్ ఇండియా' బిరుదు ప్రకటించింది.
1. (ఎ), (ఆర్) సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2. (ఎ), (ఆర్) సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
3. (ఎ) సరైనది, (ఆర్) తప్పు
డి. (ఎ) తప్పు, (ఆర్) సరైనది

249. దేశంలోనే డిగ్రీ పట్టా అందుకున్న మొదటి ముస్లిం మహిళ?
1. తయ్యాబా బేగం సాహిబా బిల్‌గ్రామి
2. నిలోఫర్
3. మహలభా చందాబాయి
4. ఎవరూ కాదు

250. 1857 భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ పరిణామాల వల్ల హైదరాబాద్ సంస్థానంలో ప్రధానంగా కలిగిన మార్పు ఏది?
1. బ్రిటిష్ రెసిడెంట్ ఆధిపత్యం పెరిగింది.
2. పరిపాలనలో సాలార్ జంగ్ ప్రభావం విపరీతంగా పెరిగింది
3. బ్రిటిష్ వారి ఆధిపత్యం తగ్గింది
4. ఎటువంటి మార్పు లేదు

251. ప్రతిపాదన (ఎ): సాలార్ జంగ్ ఆర్థిక సంస్కరణల్లో ఉన్న వసూళ్ల విధానాన్ని చక్కదిద్దడం ప్రధానమైంది. గత పాలకుల వేలం పద్ధతిని రద్దు చేశాడు. పన్ను వసూళ్లపై అదుపు కలిగిన దఫ్తాదారుల అధికారాలు తగ్గించాడు. పన్నులు వసూలు చేసే గుత్తేదారుల స్థానంలో నెల జీతంపై పని చేసే తాలూకాదారులను నియమించాడు. ఈ చర్యల వల్ల రాజ్యానికి ఆదాయం పెరిగింది.
కారణం(ఆర్) : సాలార్ జంగ్ పాలనకు ముందు పన్ను వసూళ్ల అధికారాన్ని వేలం పద్ధతిలో చేజిక్కించుకున్న గుత్తేదార్లు ప్రభుత్వ అధికారాలుతో లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకుని, అధిక పన్నులు వసూలు చేసి తక్కువ మొత్తాన్ని ప్రభుత్వానికి కట్టేవారు. దీంతో ఆదాయానికి గండి పడేది.
1. (ఎ), (ఆర్) సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2. (ఎ), (ఆర్) సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
3. (ఎ) సరైనది, (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు, (ఆర్) సరైనది

252. హైదరాబాద్‌లో మొదటిసారి పారిశ్రామిక వస్తు ప్రదర్శన (నుమాయిష్)ను సాలార్ జంగ్ ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశాడు?
1. 1846 2. 1866
3. 1856 4. 1876

253. సాలార్ జంగ్‌కు సంబంధించి కింది వ్యాఖ్యలను పరిశీలించి సరైన వాటిని గుర్తించండి.
1. సాలార్ జంగ్ స్థానికేతరులకు ముఖ్యంగా ఉత్తర భారతదేశం నుంచి అనేక మందికి ప్రభుత్వంలో ఉద్యోగాలు కల్పించాడు. ఫలితంగా తర్వాతి కాలంలో స్థానికులు, స్థానికేతరుల మధ్య వివాదాలు తలెత్తాయి. ఇది ముల్కీ ఉద్యమానికి దారి తీసింది.
2. 1862లో పోస్టల్ శాఖను ఏర్పాటు చేసి హైదరాబాద్ నుంచి బొంబాయికి టెలీగ్రాఫ్ లైన్‌ను వేయించాడు
3. 1867లో పోలీసు, రెవెన్యూ శాఖలను విలీనం చేశాడు
1. 1 2. 2 3. 1, 2 4. 3

254. మొదటి సాలార్ జంగ్ మరణించిన తేదీ?
1. 1883, ఫిబ్రవరి 8
2. 1883, మార్చి 8
3. 1883, జనవరి 4 4. ఏదీ కాదు

సమాధానాలు

230. 1	231. 3	232. 2
233. 1	234. 4	235. 3
236. 2	237. 1	238. 1
239. 3	240. 4	241. 2
242. 1	243. 2	244. 1
245. 1	246. 3	247. 2
248. 2	249. 1	250. 2
251. 1	252. 3	253. 3
254. 1		

సత్యప్రకాశ్
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్